# <u>నేపాల్ రాష్ట్రపతి భారత్ అధికార పర్యటన (17-21 ఏప్రిల్, 2017)</u>

ఏప్రిల్ 12, 2017

1. భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఆహ్వానం మేరకు, నేపాల్ రాష్ట్రపతి Rt. గౌరవనీయులైన బిద్య దేవి భండారీ భారత్ కు ఏప్రిల్ 17-21, 2017 లలో అధికార పర్యటన పై రానున్నారు.
2. అక్టోబర్ 2015 లో రాష్ట్రపతి పదవి చేపట్టిన తరువాత భారత్ కు నేపాల్ రాష్ట్రపతి యొక్క ఇది మొదటి అధికార పర్యటన. రెండు దేశాలు పంచుకున్న చారిత్రాత్మక సాంస్కృతిక బంధాలు మరియు ధృఢమైన ఇరు ప్రజల మధ్య బంధాల పై ఆధారపడిన పురాతన, ప్రత్యేక మరియు విస్తృత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయటానికి భారత్ మరియు నేపాల్ ఇస్తున్న ప్రాధాన్యతను రానున్న ఈ పర్యటన ప్రతిబింబిస్తుంది.
3. ఈ పర్యటనలో, నేపాల్ రాష్ట్రపతి భారత్ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రి తో సమావేశాలు జరుపుతారు. విదేశీ వ్యవహారాల మంత్రి మరియు ఇతర మంత్రులు నేపాల్ రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలుస్తారు. న్యూ ఢిల్లీ లో అధికార కార్యక్రమాలకు అదనంగా, నేపాల్ రాష్ట్రపతి గుజరాత్ మరియు ఓడిషలను సందర్శిస్తారు. రెండు దేశాల మధ్య ఉన్నత స్థాయి రాకపోకలు కొనసాగాలన్న పరంపర లో ఈ రానున్న పర్యటన జరుగుతున్నది మరియు ఈ పర్యటన భారత్ మరియు నేపాల్ ల మధ్య వున్న స్నేహ పూర్వక మరియు సహకార బంధాలను మరింత ధృఢం చేయగలదు.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 12, 2017